


కౌంట్‌డౌన్ 5

మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

NAMASTE TELANGANA

మంగళవారం TUESDAY 22.4.2025 | హైదరాబాద్ HYDERABAD | సంపుటి (Volume): 14 సంచిక (Issue): 317 | వెల (Price) రూ.6.50 | పేజీలు: 12+4 Pages: 12+4

మంగళవారం, సూర్యోదయం: 5-55, సూర్యాస్తమయం: 6-34. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత రుతువు చైత్ర మాసం కృష్ణ పక్షం తిథి: నవమి సాయంత్రం 6-14 వరకు. నక్షత్రం: శ్రవణం పగలు 12-45 వరకు. వర్జ్యం: సాయంత్రం 4-36 నుంచి సాయంత్రం 6-10 వరకు. రాహుకాలం: పగలు 3-23 నుంచి సాయంత్రం 4-58 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-27 నుంచి ఉదయం 9-18 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 11-06 నుంచి పగలు 11-51 వరకు. అమృతకాలం: రాత్రి 1-59 నుంచి రాత్రి 3-32 వరకు.




## పోప్ ఫ్రాన్సిస్ కన్నుమూత

- అనారోగ్య సమస్యలతో 88వ ఏట తుదిశ్వాస
- 2013లో 266వ పోప్‌గా బాధ్యతలు
- వివిధ దేశాధినేతలు, ప్రముఖుల సంతాపం

› 12

# తెలంగాణ రైతులకు | ఎవుసం నేర్పింది ఆంధ్రోళ్లే!



అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ రైతులను అరిగోస పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. ఇప్పుడు ఏకంగా రాష్ట్ర రైతుల మనోభావాలనే దెబ్బతీసింది. 'రైతు మహోత్సవం' అంటూనే తెలంగాణ రైతులను హేళన చేసింది. తెలంగాణ రైతులకు ఎవుసమే తెలియదని, ఆంధ్రోళ్లు వచ్చి నేర్పించారని కారుకూతలు కూస్తూ అవమానించింది. నిజాంసాగర్ ప్రాజెక్టు కట్టడం వల్ల ప్రకాశం, కృష్ణా, గుంటూరు జిల్లాల వాళ్లు వలస వచ్చి ఇక్కడ వ్యవసాయం చేస్తూ తెలంగాణ రైతులకు కూడా నేర్పించారంటూ నిజామాబాద్‌లో సోమవారం నిర్వహించిన రైతు మహోత్సవ సభలో టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలు.. ఎవుసంలో దేశానికే ఆదర్శంగా నిలిచిన తెలంగాణ రైతుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశాయి.

> “ నిజాంసాగర్ కట్టినప్పుడు ఇక్కడికి ప్రకాశం, కృష్ణా, గుంటూరు జిల్లాల వాళ్లు వచ్చి వ్యవసాయంలో స్థిరపడ్డరు.. వాళ్లు వ్యవసాయం చేయడమే కాకుండా తెలంగాణ రైతులకు కూడా నేర్పిండ్రు. - పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్

- ప్రకాశం, కృష్ణ, గుంటూరోళ్లే ఇక్కడికొచ్చి సాగు నేర్పించిండ్రు
- నిజాంసాగర్ వల్లే ఈ ప్రాంతంలో ఆంధ్రా రైతులు స్థిరపడ్డరు
- రైతు మహోత్సవ సభలో పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ వ్యాఖ్య
- పీసీసీ చీఫ్ వ్యాఖ్యలు తెలంగాణకు అవమానం: నిరంజన్‌రెడ్డి
- మహేశ్‌కుమార్‌గౌడ్ క్షమాపణ చెప్పాలి: వేముల డిమాండ్
- కాంగ్రెస్ నేతలవి బానిస బతుకులు: మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి ఫైర్

నిజామాబాద్, ఏప్రిల్ 21 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): తెలంగాణ రైతులను కాంగ్రెస్ పార్టీ మరోసారి అవమానించింది. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ తెలంగాణ రైతుల మనోభావాలను దారుణంగా దెబ్బతీశారు. ఆంధ్రా నుంచి వచ్చి ఇక్కడ స్థిరపడినవారే తెలంగాణ రైతులకు వ్యవసాయం నేర్పించారంటూ వ్యాఖ్యానించారు. సోమవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని జీజీ కాలేజీ మైదానంలో నిర్వహించిన రైతు మహోత్సవం ప్రారంభ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. '1923లో నిజాంసాగర్ ప్రాజెక్టును నిర్మించినప్పుడు ప్రకాశం, కృష్ణా, గుంటూరు జిల్లాల నుంచి పలువురు రైతులు ఇక్కడికి వచ్చి వ్యవసాయంలో స్థిరపడ్డారు. వారంతా వ్యవసాయం చేయడమే కాకుండా మాక్కూడా వ్యవసాయం నేర్పించారు' అంటూ వ్యాఖ్యానించారు. ఆంధ్రా ప్రాంతం వారి వల్లే తెలంగాణ రైతులు వ్యవసాయం నేర్చుకున్నారనే విధంగా పీసీసీ అధ్యక్షుడు చేసిన వ్యాఖ్యలపై దుమారం రేగుతున్నది. బాన్సువాడ, బోధన్, డిచ్‌పల్లిలో ఆంధ్రా రైతులు స్థిరపడ్డారంటే, అదంతా నిజాంసాగర్ ప్రాజెక్టు గొప్పతనం అంటూ చెప్పుకొచ్చారు. నిజాం వారందరినీ ఈ ప్రాంతానికి తీసుకొచ్చారని (ఆంధ్రావారిని › 6వ పేజీలో



## రైతు భరోసా ఆలస్యంపై రైతులు మన్నించాలి

- కుటుంబానికి కష్టాలు ఉన్నట్టు ప్రభుత్వానికీ బాధలు ఉన్నాయి
- తక్కువ నీళ్లు పెడితే ఎక్కువ దిగుబడి
- వరి కాకుండా ఆయిల్‌పామ్ పంటపై రైతులు దృష్టిపెట్టాలి: మంత్రి తుమ్మల

› 6



అకాల వర్షం రైతులను నిండా ముంచింది. జోగుళాంబ గద్వాల జిల్లా మానవపాడు మండలంలో వర్షానికి కల్లాల్లో ఆరబోసిన మిరప, పొగాకు పంటలు తడిసి ముద్దయ్యాయి. మానవపాడులో తడిసిన మిర్చిని సోమవారం పరిశీలిస్తున్న ఎమ్మెల్యే విజయుడు.


## ఇదేనా రైతు మహోత్సవం!

### కొనుగోలు కేంద్రంలోనే కుప్పకూలిన మహిళా రైతు



- ధాన్యం అమ్మేందుకు 4 రోజులుగా నిరీక్షణ
- వడ్లు నేర్పుతూ వడ దెబ్బతో మృతి
- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి స్వగ్రామంలో ఘటన

› 7






అనపర్తి లక్ష్మి అర్కల గోపాల్‌రెడ్డి

### ఇద్దరు రైతుల ఆత్మహత్య

- దిగుబడి రాక.. అప్పులు కట్టలేక ఒకరు
- నోటీసుతో పరువుపోయిందని మరొకరు
- జనగామ, నిజామాబాద్ జిల్లాల్లో విషాదం

› 7



## ఈ ప్రభుత్వంలో దేనికీ గ్యారెంటీ లేదు

- కాంగ్రెస్ సర్కారుపై సొంత ఎమ్మెల్యే నిస్సహాయత
- ఓ వ్యక్తితో నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంభాషణ
- ఆడియో వైరల్ చేశాడని బీఆర్‌ఎస్ నేత అరెస్టు

› 5



## ఇందిరమ్మ ఇల్లు రాలేదని కాంగ్రెస్ నేత ఆత్మహత్యాయత్నం

› 5


## టీచర్లకు సెలవుల్లేవ్!

- ఎవరూ హెడ్‌క్వార్టర్స్ విడిచి వెళ్లొద్దు
- మే నెలలో టీచర్లందరికీ శిక్షణ
- నెలాఖరులోపు ఆర్పీల ఎంపిక
- పాఠశాల విద్యాశాఖ ఆదేశాలు

› 5

## నేడు ఇంటర్ ఫలితాల విడుదల

› 8





ఈ నెల 27న హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించే బీఆర్‌ఎస్ రజతోత్సవ మహాసభకు సుమారు 1,300 ఎకరాల సువిశాల ప్రదేశంలో ఏర్పాట్లు చకచకా కొనసాగుతున్నాయి. 400 మంది అతిథులు కూర్చునేలా బాహుబలి వేదిక ముస్తాబవుతున్నది.

## చరిత్రలో నిలిచేలా రజతోత్సవం

- గ్రామగ్రామాన పండుగ వాతావరణం
- ఇప్పటికే సిద్ధమవుతున్న పల్లెలు, పట్టణాలు
- దేశంలోనే అతిపెద్దగా సభగా రికార్డు సృష్టించే అవకాశం

› 3



## నీలమ్మ విరాళం 2 వేలు

- రజతోత్సవ సభ నిర్వహణకు అందజేత
- పెద్ద మనసుకు మాజీ ఎమ్మెల్యే పెద్ది కృతజ్ఞతలు

› 3

## నకిలీ రూ.500 నోట్లతో జాగ్రత్త

- అసలైన వాటిలాగే ఫేక్ నోట్లు
- వాటిని గుర్తించడం కూడా కష్టమే
- కేంద్ర హోం శాఖ హెచ్చరికలు

› 10



## ఏఐతో లక్షల జాబ్స్ గల్లంతు

› 10

- వందేండ్లలో ఎన్నడూ చూడని పరిస్థితి
- బిల్ గేట్స్, బరాక్ ఒబామా హెచ్చరిక




# అర్ధరాత్రి అరాచకం నిజమే!

## లగచర్ల ఎస్టీ, ఎస్సీలకు లాకప్‌లో చిత్రహింసలు



గుండె నొప్పితో బాధపడుతున్న లగచర్ల గిరిజన రైతు హీర్యానాయక్‌కు బేడీలు వేసి దవాఖానకు తీసుకువచ్చిన పోలీసులు (ఫైల్)

- కావాలనే పోలీసులు సీసీ కెమెరాలు ఆఫ్ చేశారు
- ఠాణాలోనే ఉంచి జీడీ ఎంట్రీలో పేర్కొనలేదు
- ఓ మహిళ తొడపై కమిలేలా దాడి చేశారు
- గిరిజన మహిళలను ఇష్టం వచ్చినట్టు కొట్టారు
- మైనర్లు, విద్యార్థులపై అక్రమ కేసులు పెట్టారు
- బీఆర్‌ఎస్ అనుకూల రైతులనే టార్గెట్ చేశారు
- కాంగ్రెస్ అనుకూలురపై ఎలాంటి కేసులు లేవు
- కానిస్టేబుళ్లు సహా ఉన్నతాధికార్ల అత్యుత్సాహం
- నిబంధనల ప్రకారం భూ సేకరణ జరగలేదు
- లగచర్ల అరాచకంపై 6 వారాల్లో నివేదిక ఇవ్వండి
- సీఎస్, డీజీపీకి ఎన్‌హెచ్‌ఆర్సీ ఆదేశం › 2
- లచగర్ల ఘటనపై కమిషన్ నివేదిక విడుదల
- లగచర్ల రైతులకు రేవంత్ క్షమాపణ చెప్పాలి: కేటీఆర్
- లగచర్ల రైతులపై రెండు ఎఫ్‌ఐఆర్‌ల కొట్టివేత
- మొదటి ఎఫ్‌ఐఆర్‌పై దర్యాప్తునకు హైకోర్టు అనుమతి

లగచర్ల ఘటనపై ఆలస్యంగానైనా వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. స్థానిక మీడియాను ఎంత మేనేజ్ చేసినా.. ఆ రోజు అర్ధరాత్రి పోలీసు అరాచకాలు, దౌర్జన్యాలు బయటికి పొక్కకుండా రాజకీయ మందబలంతో అడ్డుకున్నా.. ఆఖరికి నిజం బయట పడింది. నిరుడు నవంబర్‌లో లగచర్ల, చుట్టుపక్కల గిరిజన తండాల్లో పోలీసుల దౌర్జన్యకాండపై జాతీయ మానవహక్కుల కమిషన్ నిజ నిర్ధారణ చేసి మరీ నివేదికను బయట పెట్టింది. రాజకీయ ప్రేరేపితంగా సాగిన రాక్షస క్రీడలో పోలీసుల అత్యుత్సాహాన్ని నగ్నంగా నిలబెట్టింది. ఈ అరాచకంపై ఆరు వారాల్లోగా తుది నివేదికను అందించాలని తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీలను జాతీయ మానవ హక్కుల కమిషన్ ఆదేశించింది.



## తులం.. రూ.లక్ష

- దేశీయ మార్కెట్‌లో సరికొత్త స్థాయికి బంగారం ధరలు
- దేశ, విదేశీ ప్రతికూలతలతో రేట్లు పరుగులు
- అంతర్జాతీయంగా 3,397 డాలర్లు పలికిన ఔన్స్

› 8

## 8 మంది నక్సల్స్ ఎన్‌కౌంటర్




- మృతుల్లో కోటి రివార్డున్న కేంద్ర కమిటీ సభ్యుడు, మరో ఇద్దరు కీలక నేతలు
- జార్ఖండ్‌లో ఘటన

› 10

## కేటీఆర్‌పై తప్పుడు కేసులు.. కొట్టివేసిన హైకోర్టు

- మేడిగడ్డ డ్రోన్ కేసు, ఉట్నూరు పరువు నష్టం ఎఫ్‌ఐఆర్‌ల రద్దు
- మేడిగడ్డ కేసును కొనసాగిస్తే న్యాయప్రక్రియ దుర్వినియోగమే
- నిషేధిత ప్రాంతంగా ప్రకటించే అధికారం రాష్ట్రానికి లేదు
- డ్రోన్ ఎగురవేస్తే జరిమానా విధించే అధికారం కూడా కేంద్రానిదే
- కేసు నమోదులో 3 రోజుల జాప్యమెందుకో వెల్లడించలేదు
- ఉట్నూరు పరువు నష్టం కేసులో సరైన ఆధారాలు చూపలేదు
- తీర్పులు వెలువరిస్తూ న్యాయమూర్తి వ్యాఖ్యలు



హైదరాబాద్, ఏప్రిల్ 21 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర ప్రభుత్వం రాజకీయ కక్షతో, కుట్రపూరితంగా బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై నమోదు చేసిన రెండు తప్పుడు కేసులను రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం సోమవారం కొట్టివేసింది. గత ఏడాది మేడిగడ్డ బరాజ్‌ను సందర్శించిన సమయంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో, ఆ తరువాత ఆదిలాబాద్ జిల్లాలో పర్యటన సందర్భంగా › 6వ పేజీలో

## ఎకోరెన్‌పై అనుమానాలెన్నో!

- రూ.27వేల కోట్లతో సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు ఎంవోయూ
- బాబు డైరెక్షన్‌లో ఈ సంస్థ తెలంగాణకు వచ్చినట్టు ప్రచారం
- పదేండ్ల క్రితం మొదలైన సంస్థ భారీ పెట్టుబడి పెట్టగలదా?
- ఎకోరెన్ ప్రమోటర్ లక్ష్మీప్రసాద్ బాబు అనుచరుడి బంధువే!



రాష్ట్రంలో సోలార్ ప్లాంట్లు పెట్టేందుకు ఎకోరెన్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ ఏకంగా రూ.27 వేల కోట్లతో రేవంత్ సర్కారుతో ఒప్పందం కుదుర్చుకున్నది. పదేండ్ల క్రితమే మొదలైన ఈ సంస్థకు ఇంత భారీ పెట్టుబడులు పెట్టే సత్తావున్నదా? లేక షెల్ కంపెనీయా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఏపీ సీఎం బాబు డైరెక్షన్‌లోనే ఒప్పందం కుదిరినట్టు తెలుస్తున్నది.

› 8

## వివాదాస్పద 'మారుబేనీ'!

- పలు దేశాల్లో లంచాల కేసులు.. ఆర్థికంగానూ బలహీనమే
- అయినా రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం



రాష్ట్ర బృందం జపాన్ పర్యటనలో చేసుకుంటున్న పెట్టుబడి ఒప్పందాలన్నీ డొల్ల కంపెనీలతోనేనా? అంటే అవుననే సమాధానం వస్తున్నది. తెలంగాణ ప్రభుత్వంతో రూ.5,700 కోట్ల పెట్టుబడి ఒప్పందం చేసుకున్న ఉర్సా కంపెనీకి ఎక్కడా ఊరు.. పేరు.. లేదని వెల్లడైన మరునాడే మరో కంపెనీ బాగోతం బట్టబయలైంది. రూ.1,000 కోట్ల పెట్టుబడి ఒప్పందం చేసుకున్న మారుబేనీ సైతం అత్యంత వివాదాస్పద కంపెనీ అని తేలింది.

› 8